# నిద్రపట్టని రాత్రి



## శంకర్‌రావు శెంకేసి

ఎం. బి.ఎ. పూర్తిచేసి ప్రైవేటు కంపెనీ ఉద్యోగంలో చేరానో లేదో ఇంట్లో నా పెళ్ళిపోరు మొదలైంది. మరో రెండేళ్ళ తర్వాత పెళ్ళి చేసుకొంటానని ఎంత చెప్పినా ఇంట్లో నామాట వినే పరిస్థితి కన్పించడం లేదు. 'ఇరవై ఐదేళ్ళొచ్చాయి... ఆడపిల్లవైతే ఇద్దరు పిల్లల తల్లికావాల్సిన వయస్సు నీది, అయినా ఇంకా పెళ్ళి వద్దంటావే మిత్రా' నానమ్మ నిలదీసి వేసే ప్రశ్నల పరంపర నాకు ఊపిరి సలపనివ్వడం లేదు. అయినా నేను ఎలాగోలా నసపెడుతూ నెగ్గుకొస్తున్నప్పటికీ ఫలితం కన్పించడం లేదు.

మొన్నటికి మొన్న 'ఒరే శివుడూ పవిత్రా నీ ఉద్దేశం.. పెళ్ళి చేసుకొనే ఆలోచన లేకపోతే ఖరాకండిగా చెప్పు, చిన్నోడికైనా సంబంధాలు చూస్తాం...' అని నానమ్మ తన బోసి నోటితో అన్న మాటలు నా అహాన్ని, ఆత్మాభిమానాన్ని లాగి కొట్టినట్లు తాకడంతో పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ చెప్పక తప్పలేదు. అసలు మా అన్నయ్య పెళ్ళితో మేన సంబంధాలు పూర్తయిపోయాయిగాని, ఒకవేళ నాకే గనక మేనమామ కూతురుంటే నానమ్మ పోరుతో ఎప్పుడో పెళ్ళయిపోయి నిజంగానే ఇద్దరు పిల్లలకు తండ్రినై వుండేవాడిని. అదృష్టవంతున్ని కాబట్టే ఇప్పటివరకు పెళ్ళి ప్రస్తావన రాలేదు.

పెళ్ళి గురించి మొదటి నుండి నాకు కొన్ని ఆలోచనలున్నాయి. హోదాగల కుటుంబం, అందమైన అమ్మాయి, డిగ్రీ చదువు, మంచి కట్నం ఇచ్చే సంబంధం వస్తేనే మూడుముళ్ళకు ఒకే అనాలని గట్టిగా నిర్ణయించుకున్నాను. ఈ విషయాన్నే అమ్మా, నాన్న, నానమ్మ వద్ద ప్రస్తావించి 'అలాంటి సంబంధమైతేనే చూడండి' అని ఖచ్చితంగా చెప్పేసి సంబంధాల వేటను అప్పగించాను. పిల్లను చూడమని వెంటనే మా బంధుగణాలకు సమాచారం పాస్ అయింది. వారంరోజుల్లో ఒకటి రెండు సంబంధాలు వెతుక్కుంటూ వచ్చాయిగాని చదువు

పెళ్ళి గురించి మొదటినుండి నాకు కొన్ని ఆలోచనలున్నాయి. హోదాగల కుటుంబం, అందమైన అమ్మాయి, డిగ్రీ చదువు, మంచి కట్నం ఇచ్చే సంబంధం వస్తేనే మూడుముళ్ళకు ఒకే అనాలని గట్టిగా నిర్ణయించుకున్నాను. ఈ విషయాన్నే అమ్మా, నాన్న, నానమ్మ వద్ద ప్రస్తావించి 'అలాంటి సంబంధమైతేనే చూడండి' అని ఖచ్చితంగా చెప్పేసి సంబంధాల వేటను అప్పగించాను.

టెన్త్ అనో, కట్నం 'అంత' మొత్తంలో ఇచ్చుకోలేరనో తెలిసిపోవడంతో అసలు అమ్మాయిలను చూడకుండానే రిజెక్టు చేసేశాను. ఆ తర్వాత మరో మూడు నాలుగు సంబంధాలు వచ్చినా నేననుకున్నట్లు లేకపోవడంతో వాటికీ మోక్షం లభించలేదు.

'రామ..రామ...ఏ సంబంధం తీసుకొచ్చినా ఏదో ఓ వంక పెట్టి వద్దంటున్నాడే... వీడికి ఈ జన్మలో పెళ్ళవుతుందా?' అని నానమ్మ మా అమ్మతో నసుగుతుంటే 'నాతో పెట్టుకోవద్దంటే విన్నావు కాదు మరి...' అని లోలోపలే నవ్వుకున్నాను. మా వాళ్ళు నన్నంటున్నారుగాని, వీళ్ళకు పెళ్ళి సంబంధాలు చూడటం రాదండి. నాకైనా ఐదువేలొచ్చే ఓ ప్రైవేటు ఉద్యో గం వుంది కాని, నా ఫ్రెండ్స్ సర్కిల్‌లో ఐదు రూపాయలు సంపాదించని వాళ్ళు కూడా అంతంత కట్నంతో అందమైన అమ్మాయిల మెళ్ళో మూడుముళ్ళు వేస్తుంటే నాకు అసూయ కల్గేది. వెయ్యి అబద్ధాలాడైనా ఓ పెళ్ళి చేయమని ఎవరన్నారోగాని అమ్మాయిల తల్లిదండ్రులకు బిల్డప్‌ల మీద బిల్డప్‌లు ఇస్తూ మధ్యవర్తుల మాయాజాలంతో నా ఫ్రెండ్స్ ఒక్కొక్కడు పెళ్ళి చేసుకొని సెటిలైపోవడం చూస్తుంటే 'పెళ్ళి చేసుకో...చేసుకో...అని గోలపెట్టడమే గాని ఇలాంటి సంబంధాలు తీసుకొచ్చావా..' అని నానమ్మపై కత్తులు నూరాలనిపించేది.

నా టేస్టులు, ప్రిఫరెన్సులు నచ్చకపోయినా మా వాళ్ళు పెళ్ళి సంబంధాలు చూడటం ఆపలేదు. అదేం మాయోగాని మా ఇంట్లో మొదలైన పెళ్ళిగోల ఇప్పుడు బయటకికూడా పాకింది. అటు ఆఫీసులో, ఇటు బంధువర్గాల్లో 'ఏమోయ్... నీ పెళ్ళెప్పుడు' అని ప్రతీ ఒక్కరు సమయం, సందర్భం లేకుండా అడిగేస్తుండటం నాకు చాలా ఇబ్బందికరంగా పరిణమించింది. అదీగాక నా క్లాస్‌మేట్లు ఒక్కొక్కడు వరుసగా తండ్రులై అంకుల్స్‌గా మారిపోతుండటంతో నేను 'ముదురు' కేసును తయారవుతున్నానా? అనే అనుమానం ఎప్పుడూ వెంటాడి వేధిస్తూ వుండేది. అయినా ఎందుకో పెళ్ళి విషయంలో నేను కాంప్రమైజ్ కాలేకపోతున్నాను.

** ** **

ఓ రోజు మా బంధువుల ఇంట్లో పెళ్ళి వుంటే నేనూ, అమ్మా వెళ్లాం. పెళ్ళయిన తర్వాత అక్కడికి దగ్గరలో వున్న మా పెద్దమ్మను చూడటానికి వాళ్ళింటికి వెళ్ళాం. కుటుంబ విషయాలు, బంధువుల విషయాలు మాట్లాడుకోవడం పూర్తయిన తర్వాత ఊహించినట్టే నా పెళ్ళి ప్రస్తావన మొదలైంది. దాంతో అక్కడే వున్న మా అక్కయ్య (పెద్దమ్మ కూతురు) 'మాకు తెలిసిన వాళ్ళమ్మాయి వుంది. ఇక్కడే వాళ్ళ మావయ్య ఇంట్లో వుంటూ చదువుకొంటోంది. వాడు చూస్తానంటే ఇప్పుడే పిలిపిస్తాను' అనడంతో మా అమ్మ 'ఎవరూ..' అని ఆరా తీయడం, వెంటనే సుదీర్ఘమైన చర్చలు జరగడం ఆ అమ్మాయి కుటుంబానికి మాకు ఎక్కడో లింకు దొరకడం చకచకా జరిగిపోయింది. ఇంకేముంది అమ్మాయిని పిలిపించమని మా అమ్మ, పెద్దమ్మా చెప్పడం మా అక్కయ్య రంగంలోకి దిగిపోవడం వెంటవెంటనే జరిగిపోయాయి.

అమ్మాయికి సకల అలంకరణలు చేసి లాంఛనంగా తీసుకొచ్చి అబ్బాయి ముందు కూర్చోబెట్టే పెళ్ళి చూపుల ప్రహసనానికి నేను మొదటినుండి వ్యతిరేకమైనప్పటికీ అనుకోకుండా ఇరుక్కుపోయాను. ఫలానా చోట అమ్మాయి వుంది అని తెలియగానే ఇన్‌ఫార్మల్‌గా చూసి ఒకవేళ నచ్చకపోతే అక్కడితోనే ఆగిపోవడం మంచిదని నా అభిప్రాయం. అప్పుడు ఎవరు ఎవరికి నచ్చకపోయినా ఫీలయ్యే అవకాశం ఎక్కడా వుండదు. కాని ఇప్పుడు అనుకోకుండా ఇక్కడ చిక్కుకుపోయాను. వద్దంటే పెద్దమ్మ, అక్కయ్య మరో రకంగా అర్థం చేసుకుంటారేమో? పెళ్ళి చూపుల తతంగం తప్పదని నిర్ధారించుకున్న తర్వాత నాలో మెల్లగా టెన్షన్ మొదలైంది. ఎందుకంటే పెళ్ళిచూపుల్లో ఎదురెదురుగా కూర్చొని ఒక అమ్మాయిని చూడటం ఇదే మొదటిసారి కాబట్టి. సమయం గడుస్తున్న కొద్దీ నాలో టెన్షన్ అంతకంతకూ పెరిగిపోతోంది. మొహం కడుక్కొని ఫ్రెష్ కమ్మని పెద్దమ్మ నన్ను పురమాయించడంతో అలా వెళ్ళి ఇలా ఫ్రెష్ అయి వచ్చాను.

'అమ్మాయి ఎలా వుంటుంది? నేననుకున్నట్లు వుంటుందా? ఇంతకీ నేనామెకు నచ్చుతానా? ఆమెతో నేనేమైనా మాట్లాడాలా? మాట్లాడితే ఏం మాట్లాడాలి? సమాధానం చెబుతుందా?...' ఆలోచనల పరంపర నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నా జీవితంలో నాకిది తొలి అనుభవం కావడంతో నాలో క్షణక్షణం ఉత్కంఠ పెరిగిపోతోంది.

అర్ధగంట గడచిపోగానే అక్కయ్య హడావిడిగా వచ్చి 'అమ్మాయి కాలేజీ నుండి ఇప్పుడే వచ్చిందిట. పదినిమిషాల్లో ఇక్కడికి వస్తుంది. నేను వెళ్ళి తీసు కొస్తా' అని చెప్పి వెళ్ళిపోయింది. నాలో కౌంట్‌డౌన్ స్టార్ట్ అయింది. ఈ వ్యవధిలో మా పెద్దమ్మ వాళ్ళింటికి

ఇరుగుపొరు గున వున్నవారు కాబోలు పెళ్ళి చూపుల్ని తిలకించడానికి ఒక్కొక్కరు వచ్చి కూర్చొంటున్నారు. ఎదురుగా వున్న బెంచిపై అందమైన దుప్పటి పరిచారు. నా పక్కన మా బావగారు కూర్చొన్నారు. ఈలోగా అమ్మాయి కుటుంబం గురించి మా బావ నాకు బ్రీఫింగ్ ఇవ్వడం మొదలెట్టాడు. అమ్మాయి వాళ్ళది వ్యవసాయ కుటుంబం అని ఐదెకరాల మాగాణి, కొంత మిట్ట వుందని, ఒక్కతే కూతురు కావడం వల్ల ముందుముందు బాగా చూసుకునే అవకాశం వుంటుందని... అసలు కథ ప్రారంభం కాక ముందే మా బావ 'చరిత్ర' చెబుతున్నాడు. నేను ఆయన మాటల్ని మౌనంగా ఆలకిస్తున్నానేగాని మారు మాట్లాడటం లేదు.

ఇంటిముందు గేటు తెరుస్తున్న శబ్దం... వెంటనే తలతిప్పి విండోలోంచి చూసాను. అక్కయ్య.. ఆమె వెనకే చీరకట్టులో అమ్మాయి. 'అదిగో మీ అక్కయ్యతో వస్తుందే... ఆమే అమ్మాయి. బాగా చూసుకో.. తర్వాత నేను సరిగా చూడలేదని చెప్పొద్దు' బావ చెవిలో చెబుతున్నాడు. విండోలోంచి ఆమెను రెప్పవేయకుండా చూసిన నేను ఆమె గదిలోకి వచ్చి నాకెదురుగా గల బెంచిపై కూర్చున్న తర్వాత సూటిగా చూడలేకపోతున్నాను. గుండె దడదడా కొట్టుకొంటోంది. నేనిందుకిలా టెన్షన్‌గా ఫీలవుతున్నానో నాకే అంతుబట్టడం లేదు.

'నీ పేరేంటమ్మా..' మా బావగారు మెల్లగా ఆమెను ప్రశ్నించారు. 'శిరీష...' సన్నని గొంతుతో మూడక్షరాల ఆ పేరును తల ఎత్తకుండానే ముద్దుగా పలికింది. 'ఏం చదువుతున్నావ్...' మళ్ళీ బావగారి ప్రశ్న. 'బి.ఎస్సి...' అదే తీయని గొంతుతో జవాబు. మా బావగారు, పెద్దమ్మ ఆమెను ప్రశ్నిస్తుండటం ఆమె చెప్పడానికి తడబడ్డప్పుడు ఆమె మావయ్య, అత్తయ్యలు జోక్యం చేసుకొని సమాధానం చెబుతుండటం సహజంగా జరిగిపోతోంది. 'ఇదిగో శిరీషా... వీడే అబ్బాయి. పేరు శివరామ్. ఫైనాన్స్ మేనేజర్‌గా ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. నెలకు ఐదువేలు జీతం' బావ నా గురించి చెప్పగానే శిరీష మెల్లగా తలెత్తి నావంక చూసీ చూడనట్లు చూసింది. ఆ క్షణంలో అనూహ్యంగా నా కళ్ళు ఆమె కళ్ళు పరస్పరం ఒకేసారి కలుసుకున్నాయి. అంతే నాలో నవరాగాలు పలికి సహస్ర భావ కెరటాలు ఉప్పొంగాయి. అద్భుతం... ఆశ్చర్యం... శిరీష నేననుకునే అందానికి సరిగ్గా అమరిపోయే నిర్వచనం. చూస్తుంటే చూడాలనిపించే రూపం ఆమెది.

'ఎలా వుందిరా అమ్మాయి..' బావగారి ప్రశ్న. కనీకన్పించనట్టు నవ్వి ఊర్కొన్నాను. 'అమ్మాయితో ఏదైనా మాట్లాడాలనుకుంటే మాట్లాడు' బావ నా చెవిలో మెల్లగా ఊదారు. మాట్లాడాలని ఉత్సాహంగా వున్నా ఎందుకో నాకు గొంతు పెగలడం లేదు. అయినా ఏం మాట్లాడాలి? 'సిగ్గు పడనవసరం లేదు... అందరూ మనవాళ్ళేగా...' బావ నన్ను మళ్ళీ కదిలించాడు. ఊహు... ఎంత ప్రయత్నించినా గొంతులోంచి మాట బయటకిరావడం లేదు. ఇహ లాభం లేదనుకున్నాడో ఏమో మా బావ అసలు పాయింటుకొచ్చేశాడు. 'నీకు ఈడూజోడు సరిగ్గా వుంటుంది. నీ అభిప్రాయమేమిటో చెబితే మిగతా విషయాలు మాట్లాడతాం' బావగారు మళ్ళీ అడగటంతో సమాధానం చెప్పక తప్పలేదు. సహజమైన మగ 'ఇగో'తో 'బాగానే వుంది...' చిన్నగా సమాధానమిచ్చాను. 'అమ్మాయి, అబ్బాయికి నచ్చింది. ఇక మిగతా విషయాలు మాట్లాడుకుందాం' అంటూ మా బావ పెళ్ళిచూపుల ఎపిసోడ్‌ను సుఖాంతం చేసేశాడు. అమ్మాయిని తీసుకెళ్ళమని మా బావ చెప్పగానే వాళ్ళ అత్తయ్య ఆమెను తీసుకెళ్ళగా ఇక కట్న కానుకల చర్చ మొదలైంది. ఆ చర్చల్లో వుండటం ఇష్టంలేక అన్ని విషయాలు అమ్మకు, పెద్దమ్మకు అప్పగించి నేనక్కడినుండి ఇంటికి బయలుదేరాను.

శిరీషా...
వీడే అబ్బాయి. పేరు
శివరామ్. ఫైనాన్స్ మేనేజర్‌గా ఓ
ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.
నెలకు ఐదువేలు జీతం' బావ నా గురించి
చెప్పగానే శిరీష మెల్లగా తలెత్తి నావంక
చూసీ చూడనట్లు చూసింది. ఆ క్షణంలో
అనూహ్యంగా నా కళ్ళు ఆమె కళ్ళు
పరస్పరం ఒకేసారి కలుసుకున్నాయి.
అంతే నాలో నవరాగాలు పలికి
సహస్ర భావకెరటాలు
ఉప్పొంగాయి.

సాయంత్రం అమ్మ ఇంటికి చేరేవరకు నాకు ఒకటే టెన్షన్. కట్నం ఎంత మాట్లాడి వుంటారు? వారు నేననుకున్నంత ఇవ్వడానికి ఒప్పుకొని వుంటారా? లాంఛనాలు ఏమేం మాట్లాడారో? ఆలోచనలు ముప్పిరిగొంటుండగా నేను ఒక దగ్గర కుదురుగా కూర్చోలేకపోతున్నాను.

రాత్రి ఏడు గంటలకల్లా అమ్మ ఇల్లు చేరుకొంది. వచ్చీరాగానే అమ్మను ప్రశ్నించగా గాఢంగా నిట్టూర్పు విడిచింది. 'ఏమైందమ్మా...' విస్మయంతో ప్రశ్నించాను. 'ఆ సంబంధం నీకు కుదరదురా' అమ్మ ముక్తసరిగా అంది. ఒక్క క్షణం నాకేమీ అర్థం కాలేదు. 'ఏఁ..ఎందుకు' వెనువెంటనే ప్రశ్నించాను. 'అన్ని లాంఛనాలతో కలిపి లక్ష కంటే ఎక్కువివ్వలేరట వాళ్ళు. ఒక్కతే కూతురు కాబట్టి ముందుముందు పెడతామంటున్నారు' అమ్మ అసలువిషయం చెప్పడంతో నా ఉత్సాహం మీద చప్పున నీళ్ళు పోసినట్లయింది. శిరీషతో ఊహించుకున్న నా జీవితం ఒక్కరోజు గడవకముందే ముక్కచెక్కలైనట్లనిపించింది.

'కట్నం నచ్చితే ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకుంటామో చెప్పమన్నారు. ఏం చెప్పమంటావు' అమ్మ ప్రశ్న. ఏం మాట్లాడాలో నాకర్థం కాలేదు. 'నేను కాస్త ఆలోచించుకుంటానమ్మ' నిరాశతో జవాబిచ్చి నా గదిలోకి వెళ్ళిపోయాను. ఆ రాత్రి నాకు నిద్రపట్టలేదు. శిరీష కావాలో, కట్నం కావాలో తేల్చుకోలేక తీవ్రమైన అంతస్సంఘర్షణకు గురయ్యాను. నా ఫ్రెండ్ సర్కిల్‌లో ఒక్కొక్కడు మూడు నుంచి నాలుగు లక్షల దాకా కట్నం తీసుకుంటుండగా, నేను ఇంత చిన్న మొత్తానికి ఒప్పుకొంటే వాళ్ళముందు డీగ్రేడ్ కానూ? ఒకసారి కట్నం పుచ్చుకున్న తర్వాత అత్తవారు మళ్ళీ కట్నకానుకలు పెడతారని ఆశించడం కల కాదూ? అయినా మా బంధువర్గాల్లో ఇప్పుడు నడుస్తున్న ట్రెండ్‌కు కొంత అటోఇటో ఇచ్చినా బాగుండేది. ఉన్న ఒక్కగానొక్క కూతురుకు ఇంత చిన్న మొత్తం ఇచ్చి పెళ్ళి చేయాలని ఆశించే అతను ఏం తండ్రండి బాబు? ఏడేళ్ళ క్రితం పెళ్ళి చేసుకున్న అన్నయ్యకు అప్పుడే రెండు లక్షలిచ్చారు. ఇప్పుడు నేను ఇంత చిన్న మొత్తానికి ఒప్పుకుంటే మా కుటుంబంలో నా పరువేం కానూ? సుడిగుండంలా ఆలోచనల పరంపర నాలో అలజడి, అశాంతి రేపుతున్నాయి. ఎంత కాంప్రమైజ్ కావాలని ప్రయత్నించినా నా మనసు అంగీకరించడం లేదు.

** .** **

'ఏం నిర్ణయించుకున్నావురా..?' తెల్లవారి కాఫీ తాగుతుండగా నానమ్మ మెల్లగా ప్రశ్నించింది. సమాధానం చెప్పలేదు. 'ఏవిటీ వీడూ.. అడిగితే జవాబు చెప్పడే..' నానమ్మ తనలో తానే గొణుక్కొంటోంది. 'ఒరే శివుడూ...ఏం ఆలోచిస్తున్నావురా...' నానమ్మ దగ్గరగా వచ్చి తన బోసినోటితో ఆప్యాయంగా మళ్ళీ ప్రశ్నించింది. 'నేనింకా ఆలోచించుకుంటున్నాను నానమ్మా...' జవాబిచ్చాను. నానమ్మ తలపంకించింది. 'ఒరే శివుడూ...ఆకలైనప్పుడు అన్నం తినాలి, వయస్సు రాగానే పెళ్ళి చేసుకోవాలి.

నువ్విలా ఏదో ఒక కారణంతో పెళ్ళిని వాయిదా వేసుకుంటూ పోతే జీవితం

## దశ తిరిగిన సంజయ్!



సంజయ్‌దత్‌కు మళ్ళీ మంచి రోజులొచ్చాయి. చాలాకాలం తర్వాత 'వాస్తవ్' సినిమాలో ఆయన పర్‌ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాలో తన నటన బాగుందని ఎవరూ తనతో చెప్పలేదంటాడు. కాని ఫీల్డులో ఉన్నవారు నటునిగా తనను ఎప్పుడూ సీరియస్‌గా పట్టించుకోలేదని కూడా అంటున్నాడు. ఇప్పుడు బాలీవుడ్‌లో మిగతా హీరోలు బిజీగా ఉండటంతో గత్యంతరం లేక నిర్మాతలు తనతో సినిమాలు తీయడానికి ముందుకు వస్తున్నారని కూడా ఆయన వాపోతున్నాడు. అయినా వాళ్ళ ఆశలు తీర్చడానికే ప్రయత్నిస్తానని భరోసాగా చెబుతున్నాడు. ఈ ఏడాది మహిమా చౌదరితో కలిసి 'కురుక్షేత్ర'లోనూ, సల్మాన్‌ఖాన్‌తో కలిసి 'ఛల్ మేరే భయ్యా'లోనూ సంజయ్‌దత్ నటిస్తున్నాడు. మహేష్ మంజ్రేకర్ కూడా 'వాస్తవ్' సక్సెస్ కావడంతో సంజయ్‌తో మరో చిత్రం నిర్మించడానికి సమాయత్తమయ్యాడు. దీంతో తన నటన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని సంజయ్‌దత్ తపిస్తున్నాడు. మరి ఆయన్ని ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారో చూడాలి!

లో నష్టపోతావురా.' నానమ్మ వేదాంతిలా హితబోధ చేసింది.

నా బాధ నానమ్మకేం అర్థమవుతుంది. రెండు రోజులుగా తీవ్రంగా ఆలోచిస్తూనే వున్నాను. చివరకు ఓ రోజు 'కట్నం అంతైతే కుదరదని చెప్పమ్మా' అని అమ్మతో చెప్పి శిరీష సంబంధం కథకు ముగింపు ఇచ్చేసానని ఊపిరి పీల్చుకున్నాను. మంచి కట్నంతో శిరీష లాంటి అమ్మాయిలు ఇంకా దొరకకపోతారా? అన్న ఆశే అమ్మతో నన్ను ఆ మాటలు పలికించింది. మా అక్కయ్య, పెద్దమ్మ వాళ్ళు ఎలా ఫీలయ్యారో గాని మా ఇంటి కుటుంబసభ్యులు మాత్రం నా ప్రవర్తనకు కాస్త విసుక్కున్నట్లే కన్పించింది. ఆ తర్వాత షరా మామూలుగా మళ్ళీ పెళ్ళి సంబంధాల వేట మొదలైంది. నాలుగు లక్షల ఆఫర్‌తో ఓ పల్లెటూరు నుండి సంబంధం వస్తే ఇన్‌ఫార్మల్‌గా చూడటం కుదరకపోవడంతో పెళ్ళిచూపులకు వెళ్ళాను. అన్ని మర్యాదలు పొంది అమ్మాయిని చూడనైతే చూసాను గాని శిరీష రూపానికి ఆమె దరిదాపుల్లో కూడా లేకపోవడంతో 'రిజెక్టు' అకౌంట్‌లో పడవేసాను. ఆ తర్వాత మరో రెండు పెళ్ళి చూపులకు వెళ్ళినా అదే తంతు.

పెళ్ళి మాటేమోగాని ఈ చూపుల తతంగం రోజురోజుకూ నాకు అగ్ని పరీక్షలా మారిపోతోంది. శిరీష కాకుండా దాదాపు పది సంబంధాలు నాకు టచ్ అయినా ఏ ఒక్కరికీ నేను గ్రీన్ సిగ్నల్ చెప్పలేకపోతున్నాను. పోనీ అమ్మాయి అందంతో నిమిత్తంలేకుండా కట్నం చూసి పెళ్ళి చేసుకుంటానంటే, నచ్చని అమ్మాయితో జీవితాంతం ఎలా కాపురం చేయడం? పోనీ కట్నాన్ని పక్కన పెట్టి శిరీషను చేసుకుంటానంటే 'ఫైనాన్స్' అండలేకుండా జీవితాన్ని ఎలా గడపటం? నాలోని ఆర్గ్యుమెంట్లతో నా మీద నాకే అసహ్యం కలుగుతోంది. పెళ్ళి చేసుకునే ప్రతీ ఒక్కరు నిజంగానే ఇంత ప్రస్టగులవుతారా? శిరీష కథకు ముగింపు ఇచ్చేసానని అనుకున్నానేగాని ఆమె నాకు తెలీకుండానే నన్ను ప్రభావితం చేస్తోందని మెల్లమెల్లగా అర్థమవుతోంది.

** ** **

ఆదివారం కావడంతో ఇంట్లో కుటుంబ దర్బారు కొలువుదీరింది. సీన్ చూడ గానే నాకంతా అర్థమైపోయింది. చర్చేదో నా గురించే మొదలు కాబోతోందని సులభంగానే గ్రహించగలిగాను. 'శివా...' అంటూ అమ్మ పిలుపు నన్ను

పెళ్ళి చూపుల రోజు
నిన్ను కూడా ఆ అమ్మాయి
ఇష్ట పడిందట. అప్పటినుండి
ఏ సంబంధం వచ్చినా ఆమె నీలాగే కాదంటోందట. ఒకరి కొకరు ఇష్టపడ్డ వారు జీవితాన్ని పంచుకుంటే వారు చిలకాగోరింకలై
జీవిస్తార్రా. డబ్బు వ్యామోహంతో అనవసరంగా పచ్చని జీవితాన్ని నిప్పుల
మయం చేసుకోకు' ప్రవాహ ఝరిలా
సాగిపోతున్న నానమ్మ మాటలు
ఇక నాకు విన్పించడం లేదు.

చేరనే చేరింది. వచ్చి కూర్చుని ఏమిటన్నట్లు చూసాను. ఒక్క క్షణం నిశ్శబ్దం ఆవరించింది. 'ఒరేయ్... నువ్వు వారం క్రితం చూసిన ఆ నారాయణపురం సంబంధం వాళ్ళు మళ్ళీ వాకబు చేశారు. నువ్వింత వరకు ఏమీ చెప్పలేదు. వాళ్ళేమో తొందరపడుతున్నారు. ఏం చెప్పమంటావు?' అమ్మ ప్రశ్నించింది. 'ఇంకా వాకబు చేయడం ఎందుకు? నచ్చితే మరుసటి రోజే కబురు పంపేవాళ్ళంగా...' ముక్తసరిగా సమాధానం చెప్పాను. 'శివుడూ...ఇదేమైనా బాగుందట్రా... ఇంత వరకు దాదాపు పది సంబంధాలు చూసావు.



ఏదో ఓ కారణంతో వాటన్నింటినీ కాదన్నావు. మరి నీకు ఎవరు నచ్చుతార్రా?' నానమ్మ కల్పించు కుంటూ అంది.

'అంటే నా ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా ఎవరో ఒకర్ని కట్టుకోవాలా? పదిమందిని చూడటమే నా తప్పయితే ఇకముందు నేనవరినీ చూడను' విసురుగా నానమ్మకు సమాధానంగా అన్నాను.

నానమ్మ పకపకా నవ్వింది.

'శివా... ఎందుకు ఎందుకురా అలా కోపగించు కుంటావ్. పోనీ నీ పెళ్ళి కావాలంటే మమ్మల్నేం చేయమంటావో చెప్పు' అమ్మ పాయింటు కొచ్చేసింది.

'నాకు శిరీష లాంటి అమ్మాయి కావాలి...' అప్రయత్నంగానే నా నోటినుంచి ఆ మాట వెలువడింది.

అమ్మ ముఖంలో ఆశ్చర్యం.

'ఎవరా శిరీష' అంటూ నానమ్మ, అమ్మ వైపు చూసింది.

అమ్మ గుర్తుచేసింది.

'ఆ అమ్మాయినే చేసుకో రాదూ...' నానమ్మ అంది.

'ముష్టి లక్షరూపాయలతో ఎలా చేసుకోను?' ఎదురు ప్రశ్న వేశాను.

నానమ్మ ముఖంలో విస్మయం. 'శివుడూ...కట్నం లేకపోతే బతకలేవా?' నానమ్మ సూటిగా చూస్తూ ప్రశ్నించింది.

'నానమ్మా...ఇప్పటి ప్రపంచం సంగతి నీకు తెలీదు. డబ్బు.. డబ్బు. ప్రతీది డబ్బుమయం. డబ్బు లేకపోతే నీకు కనీస విలువ కూడా దక్కదు. ఓ సుఖం ఉండదు, ఓ సంతోషం వుండదు. అలాంటప్పుడు దానిని ఎలా వదులు కోమంటావ్?' నానమ్మతో వాదనకు దిగాను.

నానమ్మ చిన్నగా నవ్వింది. 'మీ అమ్మ తన పెళ్ళప్పుడు ఎంత కట్నం తెచ్చింది? మరి మీ నాన్నతో తను సంతోషంగా వుండటం లేదా? మీ తాతయ్యతో పెళ్ళప్పుడు నేనేం తెచ్చాను. మరి ఎప్పుడైనా మా మధ్య చిన్న పొరపొచ్చాలైనా వచ్చాయా? ఒరే శివుడూ... భార్య తనతో తేవల్సింది ప్రేమ, ఆత్మీయత, అనురాగాన్నే కాని ఈరోజుండి రేపెళ్ళిపోయే డబ్బును కాదురా...' నానమ్మ కొత్త భాష్యం నాలో ఆలోచనల్ని రేకెత్తిస్తోంది. 'నాలుగు లక్షలు తెచ్చి నిత్యం మనశ్శాంతి లేకుండా చేసే భార్య దొరికితే నువ్వు నీ జీవితాన్ని సంతోషంగా గడపగలుగుతావా? శివుడూ... జీవితాన్ని పంచుకోవడానికి డబ్బు తెచ్చే ఆడది కాదురా ముఖ్యం. మన సుకు, కళ్ళకు నచ్చిన సహచరి ముఖ్యం' నానమ్మ మాటలు నా మనసును నిలువునా ప్రక్షాళన చేస్తున్నాయి. 'ఒరే శివుడూ నీకో విషయం తెలుసా...పెళ్ళి చూపుల రోజు నిన్ను కూడా ఆ అమ్మాయి ఇష్టపడిందట. అప్పటినుండి ఏ సంబంధం వచ్చినా ఆమె నీలాగే కాదంటోందట. ఒకరి కొకరు ఇష్టపడ్డ వారు జీవితాన్ని పంచుకుంటే వారు చిలకాగోరింకలై జీవిస్తార్రా. డబ్బు వ్యామోహంతో అనవసరంగా పచ్చని జీవితాన్ని నిప్పుల మయం చేసుకోకు' ప్రవాహ ఝరిలా సాగిపోతున్న నానమ్మ మాటలు ఇక నాకు విన్పించడం లేదు. ఇప్పటి దాకా నేను విన్న నానమ్మ మాటలు నన్ను నేనే నమ్మలేనట్లు చేశాయి. శిరీష నన్ను తప్పించి మరెవర్నీ ఇష్టపడలేకపోతోందా? నా శరీరం తన్మయత్వంతో పులకించి పోయింది. శిరీషను చూడాలని నా మనసిప్పుడు ఉబలాటపడుతోంది. కట్నం కోసం నన్నిష్టపడ్డ శిరీషను కాదనేందుకు సిద్ధపడ్డ నేను ఎంత మూర్ఖుడిని.

'నానమ్మా...' ఆర్తిగా పిలిచాను.

ఏమిటన్నట్లు చూసింది.

'నాకు కట్నమొద్దు.. కానుకలొద్దు.. నాకు కేవలం శిరీష కావాలి. ఈ పని నువ్వే చేయాలి' నానమ్మను వేడుకున్నాను. అమ్మా నానమ్మ ముఖాల్లో చెప్పలేని ఆనందం. వెంటనే అమ్మ ఫోనులో పెద్దమ్మకి సమాచారం అందించింది.

'ముహూర్తాలు..పెట్టుకుందాం..రండి' అంటూ మరుసటి రోజే కబురొచ్చింది.

అంతే ఆ రాత్రి మళ్ళీ నాకు నిద్రపట్టలేదు.... శిరీషతో జీవితం పంచుకోబోతున్నానని.

## అదృష్టం వరించిన సల్మాన్!



**బాలీవుడ్‌లో** ముప్పయి అయిదేళ్ళ బ్రహ్మచారి సల్మాన్ ఖాన్. గత ఏడాది ఆయన నటించిన అయిదు చిత్రాల్లో మూడు హిట్టయ్యాయి. బివి నెం:1, హమ్ దిల్ దే చుకే సనమ్, హమ్ సాథ్ - సాథ్ హైన్ చిత్రాలకు జనం నీరాజనాలు పట్టారు. నిర్మాతల జేబులు నింపడంలో సల్మాన్ తనదైన పాత్రను ప్రతిభావంతంగానే పోషించాడు. మరో రెండు చిత్రాలు- జనమ్ సమఝూ కరో, హల్లో బ్రదర్ గల్లంతయ్యాయి. ఈ ఏడాది మాత్రం సల్మాన్ అదృష్టం బాగున్నట్టుంది. భారీ బడ్జెట్‌తో నిర్మించిన 'దుల్హన్ హమ్ లే జాయెంగే' చిత్రం ఆశించిన ఫలితాలు ఇచ్చినట్టుంది. మరి ఇకముందు ఆయన భవిష్యత్తు ఏ మలుపులు తీసుకుంటుందో చూడాలి.